నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

శనివారం 14 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 14, 2023 | JAGTIAL | పేజీలు : 12 PAGES


## చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలి

- ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలి
- అభివృద్ధి, సంక్షేమాన్ని ఇంటింటా వివరించాలి • కార్యకర్తలకు ఎమ్మెల్సీ రమణ పిలుపు
- మేడిపల్లిలో బీఆర్‌ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం
- నాయకులను నడిపించే శక్తి కార్యకర్తలదే : బీఆర్‌ఎస్ వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు .. 6లో



మేడిపల్లి: వేములవాడ బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు మేక పిల్లను బహూకరిస్తున్న కమ్మరిపేట గొల్ల కుర్మలు

కొత్తపల్లి: చింతకుంటలో నిర్వహించిన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో చేతులు పైకెత్తి మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతు తెలుపుతున్న కొత్తపల్లి మండల యువకులు





వెల్గటూర్: బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకుడికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

## దళితులను ఉద్ధరించడానికే అయ్య పుట్టిండు

- అన్ని వర్గాల సంక్షేమమే ఆయన ధ్యేయం
- సీఎం కేసీఆర్‌పై మంత్రి కొప్పుల ఆసక్తికర వ్యాఖ్యలు .. 8లో
- బీఆర్‌ఎస్‌లో 300 మంది చేరిక

# బీఆర్‌ఎస్ జోష్

..మధ్యపేజీలో

- అందరికంటే ముందే ప్రచారం
- దూసుకుపోతున్న అభ్యర్థులు • అన్ని నియోజకవర్గాల్లో ముమ్మరం
- యువత చేరికలతో మరింత ఉత్సాహం
- ఇంకా ఖరారుకాని ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు

బీఆర్‌ఎస్ దూసుకెళ్తున్నది. అందరికంటే ముందే ప్రచారం ప్రారంభించి హోరెత్తిస్తున్నది. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకముందే అధినేత కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించగా, అప్పటి నుంచే గులాబీ అభ్యర్థులు రంగంలోకి దిగారు. నిత్యం జనంతో మమేకమవుతూ, ఓట్లు అభ్యర్థిస్తున్నారు. తమను ఆశీర్వదిస్తే రాబోయే ఐదేళ్లలో నియోజకవర్గాలను మరింత అద్భుతంగా తీర్చిదిద్దుతామంటూ మద్దతు కూడగడుతున్నారు. కానీ, ప్రతిపక్ష పార్టీలు మాత్రం ఇంకా అభ్యర్థుల వేటలోనే ఉన్నాయి. ఎంపికపైనే కుమ్ములాటలు జరుగుతున్నట్టు తెలుస్తుండగా, టికెట్ దక్కని పక్షంలో ఎవరు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో తెలియని గందరగోళ పరిస్థితులు కనిపిస్తున్నాయి. - కరీంనగర్, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ)



జగిత్యాల: పార్టీలో చేరిన నాయకుడికి గులాబీ కండువా కప్పి ఆలింగనం చేసుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

## అవకాశమివ్వండి.. మరింత అభివృద్ధి చేస్తా

- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను నమ్మి మోసపోవద్దు
- పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలి
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పిలుపు .. 8లో
- 200 మంది బీఆర్‌ఎస్‌లో చేరిక

## నేను మీ బిడ్డను ఏ కష్టమొచ్చినా ఆదుకుంటా

- మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి
- చొప్పదండిని మరింత అభివృద్ధి చేస్తా .. 8లో
- కొండగట్టును యాదాద్రి తరహాలో తీర్చిదిద్దుతా
- ప్రతి పంచాయతీకి ₹50 లక్షలకు తగ్గకుండా నిధులు ఇచ్చాం
- చొప్పదండి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- మల్యాల మండలంలో విస్తృత ప్రచారం

మల్యాల: మ్యాడంపల్లిలో వృద్ధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, చొప్పదండి బీఆర్‌ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్



## జిల్లా ఎస్పీగా సన్‌ప్రీత్ సింగ్



జిల్లా ఎస్పీగా 2011 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సన్‌ప్రీత్‌సింగ్‌కు పోస్టింగ్ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు జగిత్యాల ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఎగ్గడి భాస్కర్‌ను బదిలీ చేయగా, ఆయన స్థానంలో డీజీపీ కార్యాలయంలో శాంతిభద్రతల విభాగం అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా విధులు నిర్వహిస్తున్న సన్‌ప్రీత్ సింగ్‌కు పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

- జగిత్యాల కలెక్టరేట్, అక్టోబర్ 13

## ₹49 లక్షలు పట్టివేత .. IVలో

ఉమ్మడి జిల్లాలో ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదు స్వాధీనం